

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

వార్త

## అంగన్‌వాడీ కార్యకర్తలు సమయపాలన పాటించాలి



**నెల్లూరు టౌన్, నవంబరు 4, ప్రభాతవార్త:** జిల్లాలోని 14 సిడిపివోల పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు అందరూ తప్పనిసరిగా సమయపాలన పాటించాలని జిల్లా ఐసిడియస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.సౌజన్య సూచించారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులకు, గర్భిణీలకు, బాలింతలకు పౌష్టికాహారాన్ని ఎప్పటికపుడు అందజేయాలన్నారు. శుక్రవారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని తన కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ వైఎస్ఆర్ కిట్లు, కోడిగుడ్లు సరఫరా చేసే కాంట్రాక్టరు నాణ్యమైనవి అందజేయాలని, లేని పక్షంలో తగిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. సీడీపీవోలు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు తరచూ అంగన్‌వాడీ కేంద్రాలను పర్యవేక్షిస్తూ అంగన్‌వాడీ కేంద్రాల ఈడు పిల్లలను గుర్తించి కేంద్రాల్లో చిన్నారులు చేరే విధంగా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. స్థానిక వనరులను గుర్తించి సద్వినియోగపరచుకుని అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధికి సమిష్టి కృషి చేయాలన్నారు. జిల్లాలో అద్దె భవనాల్లో నడుస్తున్న కేంద్రాలను మరమ్మతులకు గురై ఉన్న కేంద్రాలను గుర్తించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని ఓ ప్రశ్నకు ఆమె సమాధానం చెప్పారు. జిల్లాలోని 14 సీడీపీవోలకు గాను ఆరు మంది సీడీపీవో పోస్టులు భర్తీ కావాల్సిందని, ఆ స్థానంలో పూర్తి అదనపు బాధ్యతలతో నియమించి ఉన్నామని తెలిపారు. తమ శాఖ పరిధిలో ఎలాంటి సమస్యలున్న తన దృష్టికి వస్తే తక్షణమే పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

## కార్తీక దీపోత్సవాన్ని జయప్రదం చేయండి



**నెల్లూరురూరల్, నవంబరు4 ప్రభాతవార్త** రూరల్ పరిధిలోని నెల్లూరు చెరువు స్వర్ణాల ఘాట్‌లో నవంబరు నెల ఏడవ తేదీన కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని నిర్వహిస్తోన్న మహాదీపోత్సవాన్ని జయప్రదం చేయాలని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి భక్తులకు పిలుపునిచ్చారు. శుక్రవారం దీపోత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్తీక పౌర్ణమి సందర్భంగా గణేష్ ఘాట్‌లో విశేష పూజా కార్యక్రమాలుంటాయన్నారు. కార్తీక దీప విశిష్టత ప్రతిబింబించేలా ఆధ్యాత్మిక కార్యక్రమాలను చేపట్టామన్నారు. ఘాట్‌లో పార్థివ శివలింగాన్ని ఏర్పాటు చేస్తారన్నారు. ఉదయం నుండి ఎవరికి వారు తమ గోత్రనామాలతో అభిషేకాలు, అష్టోత్రం జరుపుకునే అవకాశాన్ని కల్పించామన్నారు. 11 గంటల నుండి 28మంది రుత్వికులతో వివిద హోమాలు జరుగుతాయన్నారు. సాయంత్రం నాలుగు గంటలకు 1008మంది మహిళలతో కార్తీక దీపోత్సవం జరుగుతుందన్నారు. అనంతరం సాయంత్రం ఆరు గంటలకు హరిద్వార్, కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయాల నుండి విచ్చేశే అర్చకస్వాములతో గంగాహారతి కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తారన్నారు. వివిద జీవనదుల నుండి తీసుకువచ్చిన జలాలతో డ్రోన్‌ల సహాయంతో దీపోత్సవంలో పాల్గొన్న భక్తులకు సంప్రోక్షణ చేస్తారన్నారు. కార్తీక దీపోత్సవ సమితికి సంఘీభావం తెలిపారు. భక్తులు విరివిగా దీపోత్సవంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి జయప్రదం చేయాలని కోరారు. కార్పోరేటర్ విజయలక్ష్మి తదితర దీపోత్సవ సమితి సభ్యులు పాల్గొన్నారు.

## కుష్ఠువ్యాధి సర్వేపై శిక్షణ




**నెల్లూరు నవంబర్ 4, ప్రభాతవార్త-వైద్యం** నగరంలోని సంతపేటలో ఉన్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి కార్యాలయంలో శుక్రవారం ఆత్మకూరు డివిజను వైద్యాధికారులకు, లెప్రసి నోడల్ పర్సన్స్‌కి, నెల్లూరు అర్బన్ సీఓలకి కుష్ఠువ్యాధిపై ఇంటింటి ఎలసిడిసి సర్వేపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఎం.పెంచలయ్య మాట్లాడుతూ నవంబర్ 15 నుండి డిసెంబర్ 5వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగతుందన్నారు. ప్రతి ఒక్కరు ఇంటింటి సర్వేలో పాల్గొని కుష్ఠు రహిత జిల్లాగా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిటిసిఓ డాక్టర్ వెంకటప్రసాద్, డిఎన్ఎంఓ డాక్టర్ పవిత్ర, డాక్టర్ కనకాద్రి, డాక్టర్ సతీష్‌చంద్రగౌడ్, డెమో శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

## ఏపీ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ సభ్యునిగా వెంకట్



**నెల్లూరు,నవంబరు4 ప్రభాతవార్త విద్య** ఆంధ్రప్రదేశ్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఎక్జిక్యూటివ్ కమిటీ సభ్యునిగా జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి నిమ్మల వీర వెంకటేశ్వర్లు ను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం విశాఖపట్నం వాల్తేరు క్లబ్‌లో జరిగిన ఏపిబిఏ ప్రత్యేక జనరల్ బాడీ సమావేశంలో సభ్యులు ఈ మేరకు ఎంపినకు చేశారు. ఈ సందర్భగా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు ముక్కాల ద్వారకానాద్ మాట్లాడుతు రాష్ట్రఅసోసియేషన్‌లో నగర వాసికి అవకాశం రావటం గర్వకారణమన్నారు. గత 15 సంవత్సరాలుగా క్రీడలకోసం వెంకట్‌చేస్తున్న కృషికి ఈ పదవి బహుమానం వంటిదని కొనియాడారు. కాగా తనపై నమ్మకంతో ఇచ్చిన పదవికి న్యాయం చేస్తానని వెంటక్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు దూడల సుధాకర్, మద్దిపాటి ప్రసాద్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## రీసర్వే, చుక్కల భూముల సమస్యలు పరిష్కరించాలి



**కావలి, నవంబరు 4 ప్రభాతవార్త** కావలి మండల పరిధిలో భూముల రీసర్వేని పూర్తి చేయాలని, చుక్కల భూముల అర్జీలు పెండింగ్‌లో పెట్టవద్దని కావలి ఆర్డీవో శీనానాయక్ ఆదేశించారు. కావలి ఆర్డీవో కార్యాలయంలో శుక్రవారం కావలి మండలంలోని రెవెన్యూ అధికారులతో సమీక్షా సమావేశాన్ని ఆర్డీవో నిర్వహించారు.

చుక్కల భూముల అర్జీల్ని త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ఎన్నికలకు సంబంధించి ఎటువంటి ఫిర్యాదులు చోటుచేసుకోకుండా ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పనిచేయాలన్నారు. ఫారం-6బి కరెక్షన్స్ పూర్తి చేయాలన్నారు. ఎప్పటికప్పుడు ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ అధికారులు అంకితభావంతో, చిత్తశుద్ధిలో లక్ష్యాలను ఛేదించాలన్నారు.

కావలి తహాశీల్దార్ మాధవరెడ్డి, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## వైద్యశాఖలో తుది మెరిట్ జాబితా విడుదల

**నెల్లూరు నవంబర్ 4, ప్రభాతవార్త-వైద్యం** వైద్య, ఆరోగ్యశాఖలోని జిల్లా ఎయిడ్స్ కంట్రోల్ విభాగం నందు ఖాళీగా ఉన్న వివిధ రకాల కాంట్రాక్టు పోస్టులకు ఇటీవల ధరఖాస్తు చేసుకున్న అభ్యర్ధుల ఫైనల్ మెరిట్ జాబితాను శుక్రవారం విడుదల చేశామని జిల్లా ఎయిడ్స్, లెప్రసి, టీబీ అధికారి డాక్టర్ వెంకటప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టర్ చక్రధర్‌బాబు ఆదేశాల మేరకు ఫైనల్ మెరిట్ జాబితా వివరాలను ఎస్పీఎస్‌నెల్లూరు.ఏపీ.జీవోవి.ఇన్/నోటీసు/రిక్రూట్‌మెంట్ అనే వెబ్‌సైట్‌లో ఉంచామని తెలపారు. ధరఖాస్తు చేసుకున్న అభ్యర్ధుల మెరిట్ జాబితాను చెక్ చేసుకోవాలని కోరారు.

# నాడు-నేడు పనులను వేగవంతం చేయాలి





**మర్రిపాడు,నవంబర్4,ప్రభాతవార్త:** నాడు-నేడు పనులను వేగవంతం చేసి పాఠశాలలను సుందరంగా తీర్చిదిద్దాలని, సచివాలయాల్లో గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధర్‌బాబు అధికారులను ఆదేశించారు. శుక్రవారం మర్రిపాడు మండలం చిలకపాడు, డిసిపల్లి గ్రామాల్లో కలెక్టర్ పర్యటించారు.చిలకపాడు లోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలను సందర్శించి అక్కడ నాడు నేడు పథకం కింద 1.37కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న అదనపు గదులను పరిశీలించారు. అనంతరం 6,8తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న సామాజిక శాస్త్రం పరిక్షలు గమనించారు. కలెక్టర్ నాడు-నేడు పనుల పురోగతిని, అమ్మఒడి నిధుల వినియోగం, మరుగుదొడ్ల పరిశుభ్రత తదితర అంశాలను గురించి తెలుసుకున్నారు. ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటుహక్కు పందేందుకు దరఖాస్తులను ఈనెల 7వ తేదీలోగా అందజేసేలా కృషి చేయాలన్నారు. చిలకపాడు గ్రామ సచివాలయాన్ని సందర్శించి ప్రజలకు అందుతున్న వివిధ సేవల గురించి పంచాయతీ కార్యదర్శి మాధవ్‌ను అడిగి తెలుసుకున్నారు. సచివాలయ భవనాలు, రైతుభరోసా కేంద్రాల భవనాలు 32కుగాను 28 భవనాలు పూర్తయ్యాయన్నారు. అనంతరం డిసిపల్లిలోని సచివాలయాన్ని సందర్శించారు. పెన్షన్‌లు సక్రమంగా పంపిణీ చేస్తున్నారా లేదా అని వాలం టీర్లను అడిగి తెలుసుకున్నారు. చేయూత పథకం లబ్ధి పొందేందుకు అవసరమైన కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలను ప్రజలు కోరిన వివిధ రకాల పత్రాలను వీలైనంత త్వరగా ఇచ్చేందుకు కృషి చేయాలన్నారు. రైతులకు అవసరమైన అడంగల్ పత్రాలను జాప్యం లేకుండా సత్వరమే ఇవ్వాలన్నారు.తహసిల్దార్ హేమంత్‌కుమార్, ఎంపిడిఓ నాగమణి, సర్పంచ్ రమామోహన్‌రెడ్డి , పాల్గొన్నారు.

## కలువాయమ్మ...దండాలమ్మ



**కలువాయి నవంబర్ 4 ప్రభాతవార్త** దండాలు...దండాలు....కలువాయమ్మ.... శతకోటి దండాలు కలువాయమ్మ అంటు మహిళలు అమ్మవారిని భజన కార్యక్రమాలతో మైమరపించారు .కలువాయి గ్రామ దేవత శ్రీకలువాయమ్మ తల్లి అమ్మవారి దేవస్ధానం నుండి అమ్మవారికి శుక్రవారం ప్రత్యేక పూజలు,విశేష అలంకరణ జరిగింది.ఇందులో భాగంగా అమ్మవారికి ఉదయం పంచామృతాభిషేకం నిర్వహించారు.సాయింత్రం కలువాయి శ్రీలలితా పారాయణ బృందం మహిళలచే లలితా పారాయణ కార్యక్రమాన్ని విన్నవించారు. అదే విధంగా ప్రతి శుక్రవారం ఆలయంలో జరిగే ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా అమ్మవారికి నైవేద్యానంతరం భక్తులకు ప్రసాద వితరణ నిర్వహించారు.ప్రత్యేకంగా అమ్మవారి గర్భగుడిలో దీపాలంకరణ జరిగింది. ఈకార్య క్రమానికి ఉభయకర్తలుగా గార్లపాటి రమేష్ ,వెంకట లక్ష్మీకుమారి,దంపతులు వారి కుటుంబసభ్యులు వ్యవహారించారు.

## డిఈఓల బదిలీలను వెంటనే ఉపసంహరించాలి



**నెల్లూరు,నవంబరు4 ప్రభాతవార్తవిద్య** డిఈఓల బదిలీలు పూర్తిగా నిబంధనలకు విరుద్దమని వెంటనేఈ బదిలీలలను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని ఎమ్మెల్సీ విఠపుబాలసుబ్రమణ్యం పేర్కొన్నారు. శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగనున్న తరుణంలో డిఈఓలను బదిలీ చేయటం విచారకమరన్నారు. అర్హతలేని వారిని ఓటర్లుగా చేరిస్తున్న తరుణంలో నెల్లూరు,అనంతపురం డిఈఓలు అడ్డుకోవటం జరిగిందన్నారు. దీనిపై కన్నెర్రచేసిన ప్రభుత్వం వారిపై బదిలీ వేటు వేసిందన్నారు. ఎన్నికల నియమావళి ప్రకారం ఎన్నికల కోడ్ వచ్చిన తరువాత అధికారులను బదిలీ చేయకూడదని, అయితే ప్రభుత్వం నిబంధలను గాలికి వదిలేని వీరిని బదిలీ చేయటం సిగ్గుచేటన్నారు.ఉపాధ్యాయ ఓటర్ల ఘటం తుది దశకు చేరుకుందని అధికార పార్టీ అభ్యర్థి డిఈఓపై తీవ్ర ఒత్తిడి తేవడాన్ని తాము ఖండిస్తున్నామన్నారు. వెంటనే బదిలీలను ఆపకుంటే ఆందోళణ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు టి.వివి ప్రసాద్, శేషులు, చలపతిశర్మ, సతీష్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# వేదగిరిపై వేడుకగా పవిత్రోత్సవాలు



**నెల్లూరురూరల్, నవంబరు4 ప్రభాతవార్త** నెల్లూరురూరల్ మండలం నరసింహకొండపై వేంచేసి ఉన్న ఆదిలక్ష్మీదేవి సమేత శ్రీవేదగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పవిత్రోత్సవాలు వేడుకగా జరుగుతున్నాయి. పవిత్రోత్సవాల్లో శుక్రవారం ఆలయ ప్రధానార్చకులు భాస్కరాచార్యులు ఆధ్వర్యంలో వేదపండితులు విశేష పూజా కార్యక్రమాలను నిర్వహించారు. విశ్వక్సేనపూజ, పుణ్యాహవచనం, పంచగవ్య ఆరాధన, రక్షాబంధనపూజ, అకల్మషహోమం, స్నపనతిరుమంజనం, అగ్నిప్రతిష్ట, కుంభావాహన, ఆరాధన, ఆదివానము, నివేదన, హోమం, నీరాజనం, తీర్థప్రసాద వినియోగం తదితర కార్యక్రమాలు జరిగాయి. ఆలయ చైర్మెన్ వేమిరెడ్డి సురేంద్రరెడ్డి, ముఖ్యకార్యనిర్వహణాధికారి గిరిక్రిష్ణ తదితర ధర్మకర్తలు ఉత్సవాల ఏర్పాట్లను సమీక్షిస్తున్నారు. వారు మాట్లాడుతూ, పవిత్రోత్సవాలను జయప్రదం చేయాలని కోరారు. ఉత్సవాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగుచర్యలు తీసుకున్నామన్నారు. పవిత్రోత్సవాలకు విచ్చేశే భక్తులకు ప్రతిరోజూ అన్నదానం ఏర్పాటు చేశామన్నారు. భక్తులకు అన్ని మౌళిక సదుపాయాలు చేకూర్చేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామన్నారు. భక్తులు విరివిగా ఉత్సవాల్లో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులవ్వాలని కోరారు. ధర్మకర్తలు అల్లూరు దినేష్‌కుమార్, నెల్లెం రఘురామయ్య, పామూరు మల్లికార్జునరెడ్డి, మడపాకుల జయమ్మ, సుంకర మస్తానమ్మ, వినుకోటి ప్రసన్నలక్ష్మి, ఇండ్ల లక్ష్మమ్మ తదితర అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# దివంగత మేకపాటి గౌతంరెడ్డి కాంస్యవిగ్రహావిష్కరణ





**ఆత్మకూరు,నవంబర్4,ప్రభాతవార్త:** ప్రజాసేవే పరమావధిగా ధనాపేక్ష లేకుండా మెట్టప్రాంత అభివృద్ధికి మేకపాటి కుటుంబం రాజకీయాల్లోకి వచ్చిందని , దేశం గర్వించదగిన వ్యక్తిగా తన తనయుడు దివంగత మంత్రి మేకపాటి గౌతంరెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని నెల్లూరు మాజీ పార్లమెంట్ సభ్యులు మేకపాటి రాజమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆత్మకూరు పట్టణ పరిధిలో నెల్లూరుపాళెం సెంటర్‌వద్ద దివంగత మంత్రి మేకపాటి గౌతంరెడ్డి కాంస్యవిగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డితో కలిసి ఆయన ముఖ్య అతిథిగాపాల్గొన్నారు. ఈసందర్భంగా దివంగత మంత్రి మేపకాటి గౌతంరెడ్డి కాంస్య విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈసందర్భంగా రాజమోహన్‌రెడ్డి మాట్లాడుతూ దివంగత మంత్రి , తనతనయుడు మేకపాటి గౌతంరెడ్డి నిరంతరం అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తూ అందరి మన్ననలను పొందారన్నారు. నిస్వార్ధ రాజకీయాలకు మరుపేరుగా నిలిచారన్నారు. తాము ఆర్ధికంగా స్ధిరపడిన తర్వాతే రాజకీయాల్లోకి వచ్చామని , ఎటువంటి ధనాపేక్ష లేకుండా ప్రజాసేవ చేయాలని తన బిడ్డలకు చెప్పానన్నారు. సంపదను నలుగురికి పంచుకోవాలే కానీ ఇతరుల సంపదల మీద ఆశపడకూదని చెప్పేవాడినన్నారు.

తమ కుటుంబం విద్య, ఆరోగ్యం, వివాహాల విషయంలో సాయం చేయాలని చెప్పానన్నారు. దివంగతముఖ్యమంత్రి వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి కుటుంబానికి తాను , తమ కుటుంబం విధేయులుగా ఎప్పటికీ ఉంటామన్నారు. వైఎస్ఆర్ నాయకత్వ లక్షణాలను పూర్తిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డిలో ఉన్నాయన్నారు. భవిష్యత్తులో రాష్ట్ర కాబినెట్ లో మంత్రిగా , కేంద్రమంత్రిగా కూడా తన తనయుడు మేకపాటి విక్రమ్‌రెడ్డి అవుతారన్నారు. సంగం బ్యారేజ్ జాతికి అంకితం చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తన కుమారుడు రాష్ట్రంలో మెజార్టీలో టాప్10లో నియోజకవర్గం ఉంటుందని హామీ ఇచ్చిన విషయం విదితమేనన్నారు.

ఎంజిఆర్ ఫౌండేషన్ ద్వారా 2.50కోట్లతో మున్సిపల్ బస్టాండును అభివృద్ధి చేస్తామన్నారు. ఎంజిఆర్ ఫౌండేషన్ ద్వారా విద్యా, వైద్యం, వ్యవసాయ రంగాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు సిద్ధంచేస్తున్నామన్నారు. గౌతంరెడ్డి సతీమణి శ్రీకీర్తిని ఫౌండేషన్ చైర్మెన్‌గా తమ కుటుంబసభ్యులను సభ్యులుగా ఉంటూ ఫౌండేషన్ ద్వారా పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నా మన్నారు. తన అన్న కుమార్తె అనన్య ద్వారా యువతకు ఉద్యోగ రంగాల్లో అవకాశం కల్పించేందుకు నైపుణ్యాభివృద్ధి సంస్థలను ఏర్పాటు చేస్తున్నా మన్నారు. ఇందులో అనన్య పాల్గొంటుందన్నారు. మండలంలోని నారంపేట సమీపంలో పారిశ్రామికవాడగా అభివృద్ధి చేస్తామన్నారు. తన అన్న మేకపాటి గౌతంరెడ్డి ఆశయాలకు అనుగుణంగా కృషి చేస్తామన్నారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్‌రెడ్డి, ఆత్మకూరు ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డిని గజమాలతో , శాలువాలతో సత్కరించారు.

## విద్యా దోపిడీ విశ్వోదయకు వైఎస్ఆర్ అవార్డు ఇవ్వడం దుర్మార్గం ఈ అవార్డును ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి




**కావలి, నవంబరు 4 ప్రభాతవార్త :**కావలి పట్టణంలో విద్యా దోపిడీ చేస్తున్న విశ్వోదయ జవహర్ భారతి ఇంజనీరింగ్ కళాశాలలకు వైఎస్ఆర్ అచీవ్‌మెంట్ అవార్డుతో పది లక్షల రూపాయలు అందజేయడం అత్యంత దుర్మార్గమని వెంటనే అవార్డును, నగదును వెనక్కి తీసుకోవాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి డిమాండ్ చేశారు. దళిత సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం కావలి ఏరియా వైద్యశాల ఎదురుగా జాతీయ రహదారిపై వున్న అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన నినాదాల ప్రదర్శనతో కూడిన ధర్నా నిర్వహించారు. విశ్వోదయ విద్యాసంస్థల వ్యవస్థాపకుడు దొడ్ల రామచంద్రారెడ్డి జీవితాంతం జవహర్ భారతి కళాశాల పేరుతో కొన్ని లక్షల మందికి విద్యాదానం చేసిన మహనీయుడన్నారు. ఆ వ్యక్తికి అవార్డు ఇవ్వకుండా విద్యను వ్యాపారంగా మార్చిన ఆయన కుమారులు వినయ్‌కుమార్‌రెడ్డి, విద్యాధర్‌రెడ్డిలకు వైఎస్ఆర్ అచీవ్‌మెంట్ అవార్డు ఇవ్వడం అన్యాయమన్నారు. ఫీజుల పేరుతో లక్షల రూపాయలు దోచుకుంటున్నారన్నారు. 110 ఎకరాల ప్రభుత్వ భూమిని అక్రమంగా తీసుకొని జవహర్ భారతి కళాశాలను నిర్వీర్యం చేస్తూ పేద పిల్లల హాస్టళ్లను మూసివేసిన ఘనత ఒక్క వినయ్‌కుమార్‌రెడ్డికే దక్కిందన్నారు. వంద ఎకరాలలో విద్యా వ్యాపారం పెట్టుకోవడమే కాకుండా సర్వే నెం.420లో మరో పది ఎకరాలు ఆక్రమించుకొని వ్యాపారం చేస్తున్న వారికి ఈ అవార్డు ఇవ్వడం పేద ప్రజలకు ద్రోహం చేయడమేనన్నారు. దొడ్ల రామచంద్రారెడ్డి లక్షల మందికి విద్యాదానం చేసిన విద్యావేత్తకు ఇవ్వకుండా వినయ్‌కుమార్‌రెడ్డికి ఇవ్వడం విద్యా వ్యాపారాన్ని ప్రోత్సహించడమేనన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, దొడ్ల రామచంద్రారెడ్డి పేర్లను చెడగొట్టే వారికి పేద ప్రజలను పీడించి విద్యా వ్యాపారం చేసే వారికి, సంక్షేమ హాస్టల్స్ మూసివేసిన వ్యక్తులకా సియం జగన్‌రెడ్డి అవార్డు ఇవ్వడం హాస్యాస్పదంగా వుందన్నారు. జవహర్ భారతి విద్యాసంస్థల పేరుకు అవమానం తెస్తున్న దొడ్ల వినయ్‌కుమార్‌రెడ్డికి అవార్డు ఇవ్వడం అన్యాయమన్నారు. వెంటనే ఈ అవార్డును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సాదు ప్రసాద్, ఎ.జాన్, దుగ్గిరాల విజయ్, నీలప్పవరపు ప్రభాకర్, జరుగుమల్లి విజయరత్నం, చౌటూరు వెంకటరత్నం, మస్తాన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆకుతోట సంఘంలో పర్యటించిన ఇంటూరి

ఉలవపాడు, నవంబరు 4, ప్రభాతవార్త : కరేడు పంచాయతీలోని ఆకుతోట సంఘంలో కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు పర్యటించారు. కాలనీ వాసులతో సమావేశం ఏర్పాటు చేసి కాలనీలోని సమస్యల గురించి వాకబు చేశారు. ఈ సందర్భంగా కాలనీలో అంతర్గత రోడ్లు సక్రమంగా లేవని, కాలనీ ఏర్పడి ఇన్నేళ్లు అవుతున్నా వీధిలైట్లు ఏర్పాటు చేయకపోవడం వల్ల ఇబ్బందులు పడుతున్నామని, కాలనీలో సుమారు 150మందికి ఇళ్ల పట్టాలు లేవని కాలనీ వాసులు నాగేశ్వరరావు దృష్టికి తీసుకువచ్చారు. అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈసారి ఎన్నికల్లో టీడీపీకి అండగా నిలవాలని, టీడీపీ మళ్లీ అధికారంలోకి రాగానే కాలనీలో అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కన్నా ప్రసాద్, పోలుబోయిన శ్రీనివాసులు, మెట్టా శ్రీనివాసరెడ్డి, బంగారురెడ్డి, హరిబాబు, ప్రసాద్, నారాయణ, వెంకటేశ్వర్లు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఇద్దరు టీడీపీ కార్యకర్తలకు ఆర్థిక సహాయం అందించిన టీడీపీ ఇంఛార్జి ఇంటూరి



**ఉలవపాడు, నవంబరు 4, ప్రభాతవార్త :**ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న ఇద్దరు టీడీపీ కార్యకర్తలకు కందుకూరు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి ఇం టూరి నాగేశ్వరరావు శుక్రవారం ఆర్థిక సాయం అ ందించారు. ఉలవపాడు మండలం ఉలవపాడుకు చెందిన పార్టీ సీనియర్ కార్యకర్త షేక్ కాలేషా కుమార్తె రేష్మా ఇటీవల అనారోగ్యంతో చనిపోయింది. కాలేషాను పరామర్శించిన నాగే శ్వరరావు ఆ కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సహాయం అందించారు. అలాగే ఉలవపాడు మండలంలోని భీమవరం ఎస్సీ కాలనీకి చెందిన జడ కుమారి భర్త ఏసోబు ఇటీవల అనారోగ్యంతో చనిపోగా, కుమారుకి రూ.5వేలు ఆర్థిక సహాయం అందించారు. కుటుంబానికి ఏ కష్టం వచ్చినా తాను అండగా ఉంటానని భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, ఉలవపాడు గ్రామ పార్టీ అధ్యక్షులు అంచుపోగు వాసు, మండలముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు యేజెస్, పార్టీ నాయకులు బడితల శివప్రసాద్, షేక్ బాజి, మత్తసాని మహేంద్ర, అమ్మనబ్రోలు మాధవ తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా కేంద్రాలలో ఎరువులు, విత్తనాలు సిద్దంగా వున్నాయి




**కావలి, నవంబరు 4 ప్రభాతవార్త:** ప్రస్తుత రబీ సీజన్‌కు అవసరమైన అన్ని రకాల ఎరువులు, విత్తనాలు రైతు భరోసా కేంద్రాలలో సిద్దంగా వున్నాయని జిల్లా వ్యవసాయాధికారి జి.సుధాకర్‌రాజు తెలిపారు. కావలి ఎడిఎ కార్యాలయంలో రబీ సీజన్ సమాయత్త సమీక్షా సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి ఆర్‌బికె పరిధిలో 25 మట్టి నమూనాలను సేకరించి వాటి ఫలితాలను రైతులకు తెలియజేయాలన్నారు. ఆ మేరకు ఎరువుల వాడకం జరిగే విధంగా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఎడిఎ జి.అనిత మాట్లాడుతూ పియం కిసాన్, వైఎస్ఆర్ భరోసా అందని రైతులకు బ్యాంక్ ఖాతా, ఆధార్ నెంబరు, ఫోన్ నెంబర్లను అనుసంధానం చేసుకునేలా రైతులకు తెలియజేయాలన్నారు. ఈకెవైసి పెండింగ్ వున్న రైతులకు గ్రామాలలో వాలంటీర్ల సహాయంతో ఈ నెల 20వ తేది లోపల పూర్తి చేయాలన్నారు. పెండింగ్ రైతుల గుర్తింపు, నమోదు ప్రక్రియ పద్దతులను విఎఎలకు శిక్షణ ఇచ్చారు. ఈ సమావేశంలో కావలి ఎడిఎ కె.కన్నయ్య, వ్యవసాయాధికారిణి జి.నిర్మల, లలిత, విజయలక్ష్మి, రహీం, వేణు, ప్రసాద్, వ్యవసాయ విస్తరణాధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

## కలువాయిలో రేపు ఉచిత వైద్యశిబిరం

**కలువాయి నవంబర్ 4 ప్రభాతవార్త:** కలువాయిలో ఆదివారం స్దానిక బివిఎన్ఆర్ జడ్‌పి హైస్కూల్ నందు డాక్టర్ మస్తాన్‌యాదవ్, మోగా ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు డాక్టర్ మస్తాన్‌యాదవ్ తెలిపారు. అదే విధంగా పలువురు హాస్పటల్ వైద్యుల సహకారంతో కూడా అన్ని రకాల వ్యాధులకు సంబంధించి పరీక్షలు నిర్వహించి ఉచిత మందులను అందజేయనున్నట్లు వారు తెలిపారు.ఉదయం 10 గంటల నుండి సాయింత్రం 5 గంటలకు ఈ కార్యక్రమం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.దూరప్రాంతాల ప్రజలకు బోజన వసతులు కూడా ఏర్పాటు చేశామని ప్రతి ఒక్కరు ఈకార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు తెలిపారు.

## నివాసయోగ్యంగా లేని నిర్మాణాలు ఏర్పాటు తగదు



**కందుకూరు, నవంబర్4, ప్రభాతవార్త:** కందుకూరు పట్టణంలో నిరుపేదలకు నిర్మించి ఇవ్వాల్సి న గృహనిర్మాణాలలో నాసిరకం పనులు జరుగుతున్నాయని టిడిపి నేతలు ఆరోపించారు.పర్యవేక్షణ లేకపోవడం,సరిగా నిధులు ఇవ్వకపోవడం,అనువైన స్ధలం లేకుండానే హడావుడిగా నిర్మాణాలు చేపట్టి లబ్ధిదారులకు అన్యాయం చేస్తున్నారని నేతలు విమర్శించారు.శుక్రవారం మహదేవ పురం రోడ్డులోని జగనన్న లేఔట్లో నిర్మిస్తున్న ఇళ్ల నిర్మాణాలను టిడిపి ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు,మాజీ శాసనసభ్యుడు దివి శివరాం,పలువురు టిడిపి నాయకులు సందర్శించారు.ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు.పునాదులకే పరిమితమైన పలు గృహాలను వారు చూశారు.వైయస్ జగన్ ప్రభుత్వం లబ్ధిదారులను మోసం చేస్తున్నారని విమర్శించారు.పునాదులు సరిగా తీయకుండానే ఇళ్లు నిర్మించడం ఏమిటని ప్రశ్నించారు.నాసిరకంగా పనులు జరుగుతున్నాయని ఆరోపించారు.వైసీపి నేతలు జేబులు నింపుకోవడానికి తప్ప నివాస యోగ్యంగా నిర్మాణాలు జరగడంలేదని అన్నారు.నిజంగా ప్రజల మేలు కోరేవారైతే ఇళ్లు ఇలాగే నిర్మాస్తారా అంటూ నేతలుఆగ్రహం వ్యక్తం చేశారు.రైతులకు పంటనీరు విడుదల చేయండి.రాళ్లపాడు ప్రాజెక్టు కింద ఈ ఏడాది వరిపంటకు నీళ్లు విడుదల చేయాలని టిడిపి నేతలు డిమాండ్ చేశారు.శుక్రవారం కందుకూరులోని రాళ్లపాడు ప్రాజెక్టు ఈఈ కార్యాలయానికి ఇన్‌చార్జి నాగేశ్వరరావుతో పాటు మాజీ ఎమ్మెల్యే దివి శివరాం ,మోషే, పలువురు టిడిపి నేతలు రైతు నాయకులతో కలిసి వెళ్లారు.ఈఈ సుగుణాపాల్‌తో మాట్లాడారు.రైతుల విజ్ఞప్తిని దృష్టిలో పెట్టుకుని సాగునీటిని సకాలంలో విడుదల చేయాలని వారు కోరారు.

## దేవాంగుల నూతన కార్యవర్గం ఎన్నిక




**నెల్లూరు టౌన్, నవంబరు 4, ప్రభాతవార్త:** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా దేవాంగుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగిందని జిల్లా అధ్యక్షులు డాక్టర్ మన్నెం సతీష్‌కుమార్ తెలిపారు. శుక్రవారం నెల్లూరు నగరంలోని ప్రెస్ క్లబ్‌లో ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గతంలో ఉన్న కార్యవర్గం పదవీ కాలం ముగియడంతో నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేయడం జరిగిందన్నారు. నూతనంగా ఏర్పడిన కార్యవర్గం ఈ నెల 6వ తేది ఆదివారం ఉదయం ప్రమాణ స్వీకారం మహోత్సవం లాంఛనంగా జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి దేవాంగుల సంక్షేమం సంఘం అధ్యక్షులు డి.కె.నాగరాజు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాంగుల కార్పొరేషన్ చైర్మన్ బీరకాయ సురేంద్ర, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొంటారని తెలిపారు. దేవాంగ సంక్షేమ సంఘం అభివృద్ధి ధ్యేయంగా పని చేసే ఈ కార్యవర్గం ఈసారి విస్తృతంగా ఏర్పాటు చేయబడం జరిగిందన్నారు. దేవాంగ సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా నడిపించడమే లక్ష్యంగా తమ సంఘం పని చేస్తుందన్నారు. ప్రధాన కార్యవర్గంలోని పది మందికి అదనంగా 9 విభాగాల సభ్యులతో పాటు 36 మంది క్రియాశీలక సభ్యులు ఈ కార్యవర్గంలో బాధ్యతలు నిర్వహించనున్నట్లు ఆయన ప్రకటించారు. నూతన కార్యవర్గములో తనతో పాటు అసోసియేట్ అధ్యక్షులుగా సజ్జా వెంకటసురేష్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పముజుల అజయ్‌కుమార్, తాళ్ల నరసింహస్వామి, మక్తాల నరేంద్ర, ప్రధాన కార్యదర్శిగా పముజుల శంకరయ్య, సంయుక్త కార్యదర్శిగా జక్కల సురేష్, కార్యదర్శిగా గోమేధికం భరత్‌కుమార్, కోశాధికారిగా కొండా మాధవయ్య, సహాయ కోశాధికారిగా మారెం మురళీ కృష్ణ, వీరితో పాటు 36 మంది క్రియాశీలక కార్యవర్గ సభ్యులు, చేనేత, యువజన, మహిళ, విద్య, వైద్య, సాంస్కృతిక, ఐటి, రక్షణ, న్యాయ, ప్రచార విభాగాల అధ్యక్ష కార్యదర్శులు ప్రమాణ స్వీకారం చేస్తారన్నారు. ఈ స్వీకార మహోత్సవం ఈ నెల 6వ తేది ఆదివారం ఉదయం 10 గంటలకు నెల్లూరు నగరంలోని మినీ బైపాస్ రోడ్డులోని శ్రీ పద్మావతి కమ్యూనిటీ హాలు నందు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముందుగా ఉదయం 9 గంటలకు నగరంలోని జ్యోతిరావ్ పూలే దంపతుల విగ్రహానికి పూలమాలలు వేసి అక్కడి నుంచి ఊరేగింపుగా ప్రమాణ స్వీకారం మహోత్సవ సభా స్థలికి చేరుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి దేవాంగుల బంధువులు, మహిళలు, యువకులు, వ్యాపారస్థులు, చేనేత కళాకారులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

## అందుబాటులో ఎరువులు, విత్తనాలు



**సైదాపురం, నవంబరు 4, ప్రభాతవార్త:** స్థానిక రైతు భరోసా కేంద్రాల్లో రైతులకు సంబంధించిన ఎరువులు, విత్తనాలు అందుబాటలో ఉన్నాయని మండల వ్యవసాయశాఖ అధికారిణి హైమావతి తెలిపారు. మండల కేంద్రమైన సైదాపురంలోని రైతు భరోసా కేంద్రంలో రైతులకు విత్తనాలను శుక్రవారం 50 శాతం సబ్సిడీతో విక్రయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని గ్రామాల్లో ఉన్న 19 రైతు భరోసా కేంద్రంలో రైతులకు కావలసిన ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రైతులకు ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ పంట నమోదు ద్వారా రైతుల కోసం ప్రభుత్వం అందిస్తున్న పథకాల ద్వారా లబ్ది పొందవచ్చున్నారు. ఆమె వెంట వ్యవసాయ సహాయకులు, రైతులు ఉన్నారు.

## నేడు ఎమ్మెల్యే ఆనం రాపూరు పర్యటన

**రాపూరు, నవంబరు 04 ప్రభాతవార్త:** ఉమ్మడి రాష్ట మాజీ ఆర్థిక శాఖ మంత్రి, వెంకటగిరఇ ఏమ్మేల్యే ఆనం రామనారాయణ రెడ్డి శుక్రవారం రాపూరులో పర్యటించనున్నట్లు రాపూరు మండల ప్రజాపరిషత్ ఆధ్యక్షులు చెన్ను బాలకృష్ణా రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మద్యాహ్నం 3 గంటలకు మండల పరిషత్ కార్యలయంలో గ్రాడ్యుయేట్ ఎన్నికలకు సంబందించి ఓటర్‌లను చేర్చడంపై నాయకులతో సమావేశం నిర్వహిస్తారన్నారు. సాయంత్రం రాపూరు మండలంలోని కండలేరు డ్యాంలో ఏర్పాటు చేయనున్న ఉద్యానవన పాలిటెక్నిక్ కళశాలకు సంబందించిన స్థలం పరిశీలనపై రెవెన్యూ అధికారులతో కండలేరు డ్యాంలో అధికారులతో కలసి పాల్గొంటారని ఆయన తెలిపారు.

## కండలేరులో 53.186 టీయంసీల నీటిమట్టం

**కండలేరుడ్యాం(రాపూరు),నవంబరు 04 ప్రభాతవార్త:** మండలంలోని కండలేరు జళాశయంలో శుక్రవారం ఉదయానికి 53.186 టీయంసీల నీటిమట్టం నమొదు అయినట్లు కండలేరు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. ఇందులో వరదనీటి రూపేణా 700 క్యూసెక్కులు,సోమశిల కండలేరు వరద కాలువ ద్వారా 1130 క్యూసెక్కుల చోప్పున జళాశయంలోకి 1830 క్యూసెక్కుల నీరు ఇన్‌ఫ్లోగా వుండగా జళాశయం నుండి లోలెవల్ స్లూయిస్ నుండి 220క్యూసెక్కులు, హైలెవల్ కెనాల్ నుండి 130 క్యూసెక్కుల నీరు,హెడ్ రెగ్యులేటర్ నుండి సత్యసాయి గంగ కాలువలోకి 1400 క్యూసెక్కుల నీరు, పిన్నేరు వాగుకు 150 క్యూసెక్కులు, 1 వ బ్రాంచి కెనాల్‌కు 25 క్యూసెక్కుల చోప్పున మొత్తం 1925 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు తెలిపారు.

## అయ్యప్ప ఆలయంలో స్వాములకు కొనసాగుతున్న అన్నదానం

**రాపూరు, నవంబరు 04 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన రాపూరులోని శ్రీశ్రీశ్రీ మహావిష్ణువు, శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి వారి ఆలయంలో కర్తీకమాసం సందర్భంగా అయ్యప్ప స్వాములకు, గోవింద స్వాములకు 10వ రోజైన శుక్రవారం అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం శ్రీ అయ్యప్ప స్వామి వారి మూలవిరాట్‌కు ప్రత్యేకంగా పలు రకాలైన సుగంధ ద్రవ్యాలు, గంగాజలం, పంచామృతాలతో అభిషేకం నిర్వహించి, ప్రత్యేక అలంకారం నిర్వహించారు. అనంతరం మద్యాహ్నం రాపూరు పట్టణంలోని శ్రీ సాయిరామ్ మెడికల్స్ నిర్వహకులు మేడికొండ పవన్ కుమార్,సాయిలక్ష్మీ దంపతులు స్వాములకు అన్నదానం నిర్వహించారు. సాయంత్రం శ్రీ ముహావిష్ణువు ఆలయ ధ్వజస్థంబానికి అకాశ దీపం వెలిగించారు. అనంతరంస్వామి వార్ల ఆలయంలో అయ్యప్ప స్వాములు, గోవింద స్వాములు అన్నదానం నిర్వహించారు. సాయంత్రం స్వాములకు బండి శంకర రెడ్డి జ్ఞాపకార్థం ఆయన సతిమణి బండి శంకరమ్మ స్వాములకు భిక్ష కార్యక్రమం నిర్వహించారు.పెద్ద ఎత్తున స్వాములు ఈ కార్యమంలో పాల్గోని పూజలునిర్వహించి బిక్ష స్వీకరించారు.

## తాతిపల్లిలో స్మశాన భూమి ఆక్రమణదారులపై చర్యలు తీసుకోండి



**రాపూరు, నవంబరు 04 ప్రభాతవార్త:** మండలంలోని తాతిపల్లి గ్రామ దళితవాడలో స్మశాన స్ధలం ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోని తమకు స్మశానం కేటాయించాలని ఆ గ్రామ ధళితులు శుక్రవారం రాపూరు రెవెన్యూ కార్యలయంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు ఎన్నో సంవత్సరాలుగా 2.5 ఎకరాల స్మశానం వుందన్నారు. అయితే కోందరు దానిని ఆక్రమించి తమకు స్మశానం లేకుండా చేశారని వాపోయారు. దీంతో తమ కాలనీలో ఎవరైనా మరణిస్తే వారిని ఖననం చేసేందుకు స్మశానం లేకుండా ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఇప్పటికైనా అధికారులు తమ స్మశాన స్ధలానికి సర్వే నిర్వహించి ఆక్రమణ దారులలో వున్న స్మశానాన్ని తమకు కేటాయించాలని కోరారు.

## పికెపాడు ఎర్రచెరువు వేలం 7న

**అనంతసాగరం,నవంబర్4,ప్రభాతవార్త:** అనంతసాగరం మండలం పడమటికంభంపాడు గ్రామంలోని ఎర్రచెరువుకు బహిరంగ వేలంపాట ఈనెల 7వ తేదీ మధ్యాహ్నం 12గంటలకు గ్రామ సచివాలయంలో జరుగుతుందని పంచాయతీ కార్యదర్శి కె.నరేంద్ర తెలిపారు. ఈవేలంపాటలో పాల్గొనదలచినవారు 1,75,000రూపాయలు డిపాజిట్ చెల్లించి పాటలో పాల్గొనాలని ఆయన తెలిపారు.

## ఘనంగా శకుంతలాదేవి జయంతి వేడుకలు




**కొండాపురం,నవంబర్4,ప్రభాతవార్త:** ప్రముఖ భారతీయ గణిత మేధావి శకుంతలాదేవి జయంతివేడుకలను కొండాపురం జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.గణిత క్లబ్ అధ్యక్షులు చల్లా.చంద్రశేఖరరెడ్డి ఆద్వర్యంలో ఈకార్యక్రమం జరిగింది.తొలుత శకుంతలాదేవి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం అయన మాట్లాడుతూ శకుంతలాదేవి దేశం గర్వించదగ్గ గణిత మేధావి అన్నారు.ఆమె చిన్నతనంనుంచే గణితంలోమంచి ప్రతిభను కనపరస్తూ దేశ,విదేశాలలో అనేక గణిత ప్రదర్శనలు ఇచ్చారన్నారు.ఆమె పలు సందర్భాలలో కంప్యూటర్ కంటే వేగంగా గణనలు చేసి హ్యూమన్ కంప్యూటర్‌గా గుర్తింపుపొందారన్నారు.వేగంగా గణనలు చేయడంలో ఆమె పేరును గిన్నీస్‌బుక్‌లో కూడా ఎక్కించడం జరిగిందన్నారు.ఈకార్యక్రమంలో ఉపాద్యాయులు,విద్యార్దులు తదితరులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు బస్టాండ్ సెంటర్‌లోవున్న మురికి గుంటలకు మోక్షం



**కొండాపురం,నవంబర్4,ప్రభాతవార్త:** మండలకేంద్రమైన కొండాపురంలో వున్న పార్లపల్లి బస్టాండ్ సెంటర్‌లో వున్న గుంటలలో నీరు నిల్వచేరి దోమలకు ఆవాసాలుగా మారింది.ఇక్కడ బి.సి బాలుర వసతిగృహం,వెలుగుకార్యాలయం సచివాలయం తదితర కార్యాలయాలు వున్నాయి.ఇటుగుండా ప్రతిరోజూ వందలమంది అటుఇటు తిరుగుతూ వుంటారు.బస్ ఎక్కేవారు,దిగేవారుకూడా మురికి వాసన పీల్చుకుంటూ పోతూవుంటారు.ఈమురుగు గుంటల్ని మండలస్తాయి అధికారులందరూ చూస్తూపోతూవుంటారు కానీ ఎవ్వరుకూడా స్పందించిన దాఖలాలు లేవు స్తానిక సర్పంచ్ బద్దిపూడి మాచర్ల చొరవతో ఈగుంటలకు మోక్షం వచ్చింది.శుక్రవారం మట్టితోలి చదునుచేయించారు.ఈదారిన అటు,ఇటు పోయే ప్రయాణికులు ఈమురికి గుంటలకు మోక్షంవచ్చిందని చెప్పుకుంటుండడం వినిపిస్తుంది.అలాగే గ్రామంలో వున్న గుంతలు కూడా పూడ్చి దోమలనుంచి కాపాడాలని గ్రామస్తులు కోరుచున్నారు.

## తహసిల్దార్‌గా ఎ.వి.రమణరావ్

**అనంతసాగరం,నవంబర్4,ప్రభాతవార్త:** అనంతసాగరం మండల తహసిల్దార్‌గా ఎ.వి.రమణరావ్ శుక్రవారం మండల రెవెన్యూ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పొదలకూరు డిప్యూటీ తహసిల్దార్‌గా విధులు నిర్వహిస్తూ అడహాక్ తహసిల్దార్‌గా పదోన్నతి లభించడంతో జిల్లా కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధర్‌బాబు ఆదేశాల మేరకు అనంతసాగరం మండలానికి బదిలీఅయినట్లు ఆయన తెలిపారు. ప్రజలకు



అందుబాటులో ఉంటానని , రెవెన్యూ సమస్యలను త్వరితగతిన పరిష్క రిస్తానన్నారు. అనంతరం ఆర్ఐ రవికుమార్ , గ్రామ రెవెన్యూ అధికారులు తహసిల్దార్‌ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## నేడు రాపూరులో అయ్యప్ప స్వామి మకర పూజ

**రాపూరు, నవంబరు 04 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన రాపూరులోని మొగల్ వీధిలో శనివారం రాత్రి శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి వారి మకర పూజ నిర్వహించనున్నట్లు గురుస్వాములు తెలిపారు.స్వర్గియ దామిశెట్టి సురేష్ నివాసంలో ఈ మకర పూజ నిర్వహిస్తున్నట్లు ఆయన కుమారుడు సాయి విఘ్నేష్ తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలలో వున్న అయ్యప్ప స్వాములు, గోవింద స్వామలు ఈ పూజలో పాల్గోని స్వామిని దర్శించుకోని తమ నివాసంలో భిక్ష స్వీకరించాలని ఆయన అభ్యర్దించారు.

## లక్షమొక్కలు నాటడమే లక్ష్యం



**బుచ్చి నవంబర్ 4 ప్రభాతవార్త** జగనన్న పచ్చతోరణం కార్యక్రమంలో భాగంగా బుచ్చిరెడ్డిపాళెం బైపాస్‌రోడ్డులో కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి,చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, జొన్నవాడ దేవస్థానం చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు,పెన్నాడెల్టా ప్రాజక్టు మాజీ చైర్మెన్ యర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ మాట్లాడుతు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆడుగుజాడలలో నడస్తు కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి దీవెనలతో బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలో లక్ష మొక్కలు నాటమే లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు.పచ్చని మెట్టు ప్రగతికి మెట్లు అన్న నినాదనంతో ప్రతి ఒక్కరు ఈకార్యక్రమాన్ని విజయవంతం అయ్యేందుకు కృషి చేయాలని ఆమె కోరారు.ఈకార యక్రమంలో కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి,వైస్ చైర్‌పర్సన్ కోటంరెడ్డి లలితారెడ్డి, కౌన్సిలర్లు షేక్ షకిలాబేగం,చీర్ల ప్రసాద్,రాచూరు సత్యనారాయణ,శ్రీదేవి,పుట్టా లక్ష్మీ కాంతమ్మ,కంఠా అనంతమ్మ, యానాదిరెడ్డి, బెల్లం మల్లారెడ్డి, పుట్టా శివకుమార్‌రెడ్డి, టంగుటూరు మల్లికార్జునరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ చెర్లో సతీష్‌రెడ్డి మోర్ల మురళీ, డాక్టర్ అల్లాబక్ష, వైసిపి నాయకులు మోర్ల మురళీ,బీమతాటి వెంకటరమణయ్య,బిట్రగుంట సురేష్ తదితరులు పాల్గోన్నారు.

## భవిత కేంద్రాల్ని సద్వినియోగం చేసుకోండి

**బిట్రగుంట, నవంబరు 4 ప్రభాతవార్త** బోగోలు మండలం కప్పరాళ్ళతిప్ప మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన భవిత విద్యా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని పాఠశాల సహిత ఉపాధ్యాయులు ఎ.కళ్యాణి, ఎన్.కాత్యాయినిలు తెలిపారు. భవిత విద్యా కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ మండలంలో వ్యక్తిగత అవసరాలు కూడా తీర్చుకోలేని దివ్యాంగ పిల్లలకు భవిత కేంద్రాలు ఎంతో ఉపయోగకరంగా వుంటాయని వారు తెలిపారు. ఈ కేంద్రంలో ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు శిక్షణ ఇవ్వడంతో పాటు అంగవైకల్యం, అవిటిజం, వినికిడి లోపం వున్న వారికి ప్రత్యేకంగా తర్ఫీదు ఇస్తున్నట్లు తెలిపారు.ఈ కేంద్రాలకు వచ్చే విద్యార్థులకు రవాణా ఖర్చులతో పాటు వారి అవసరాలు తీర్చేందుకు ఇద్దరు ఉపాధ్యాయులు, సహాయకురాలు ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. వారంలో ఒక రోజు ఫిజియోథెరిపిస్ట్ ఈ కేంద్రానికి వచ్చి నడవడం, కూర్చోలేని పిల్లలకు ఉచితంగా సేవలందిస్తారన్నారు. ప్రతి శనివారం తీవ్ర వైకల్యం కల్గిన పిల్లలకు వారి ఇంటి వద్దకే వెళ్లి అవసరమైన సేవలు అందిస్తున్నందున తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

## ఎన్ఎస్ఆర్ ట్రస్టు ద్వారా 20 వేల ఆర్థికసహాయం



**బుచ్చి నవంబర్ 4 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీ పరిధిలోని రామచంద్రాపురంలో ఎన్ఎస్ఆర్ ట్రస్టు ద్వారా బాధితులకు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ 20 వేలు అందజేశారు.ఈ నగదు చైర్‌పర్సన్ మోర్ల సు ప్రజ, వైఎస్ చైర్మన్ కోటంరెడ్డి లలితారెడ్డి,కౌన్సిలర్ చలంచర్ల శ్రీదేవి చేతుల మీదుగా చింతల సమరసింహాకు,మేకల దీవెనకు అందజేశారు.ఈ కార్యక్రమంలో కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి,వైస్ చైర్‌పర్సన్ కోటంరెడ్డి లలితారెడ్డి, కౌన్సిలర్లు షేక్ షకిలాబేగం,చీర్ల ప్రసాద్,రాచూరు సత్యనారాయ ణ,శ్రీదేవి,పుట్టా లక్ష్మీ కాంతమ్మ,కంఠా అనంతమ్మ,యానాదిరెడ్డి, బెల్లం మల్లారెడ్డి, వైసిపి నాయకులు మోర్ల మురళీ,బీమతాటి వెంకటరమణయ్య,బిట్రగుంట సురేష్ తదితరులు పాల్గోన్నారు.

## ఆ వాలంటీర్ సేవలు ప్రశంసనీయం



**బిట్రగుంట, నవంబరు 4 ప్రభాతవార్త** ఒంగోలు పట్టణంలో మతిస్థిమితం లేక రోడ్డు మీద తిరుగుతున్న రాజేశ్వరికి ప్రకాశం జిల్లా సఖి పోలీసులు, మాజీ ఉమెన్ కమిషన్ మెంబర్ రమాదేవి సహాయంతో ఇటీవల ముంగమూరు భవానీ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రంలో నిర్వాహకుడు సింహాద్రిరావు దంపతులు ఆశ్రయం కల్పించారు. అయితే మతిస్థిమితం లేని రాజేశ్వరికి వైఎస్ఆర్ పెన్షన్ కానుక అందుతున్నట్లు ఆమె ఆధార్‌కార్డు ద్వారా తెలుసుకున్న ఆదరణ కేంద్ర డైరెక్టర్ సింహాద్రిరావు సంబంధిత ఆ గ్రామ వాలంటీర్ లాలం వీనిత్‌కుమార్‌కు తెలియజేయడంతో ఆయన స్వయంగా శుక్రవారం ఆదరణ కేంద్రంకు విచ్చేసి పెన్షన్ అందించినందుకు ఆదరణ కేంద్ర నిర్వాహకులు సింహాద్రిరావు దంపతులు వాలంటీర్‌ను అభినందించారు.

## కార్తీక పౌర్ణమి దీపోత్సవం

**వింజమూరు,నవంబర్4,ప్రభాతవార్త:** వింజమూరు మండలం నల్లగొండ్ల గ్రామంలోని నీలగిరిపర్వతంపై వేం చేసియున్న శ్రీగుహమల్లీశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయ ఆవరణలో కార్తీకపౌర్ణమి దీపోత్సవం సోమవారం నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మెన్ అన్నపురెడ్డి మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. కార్తీకపౌర్ణమి దీపోత్సవం శుభసంద ర్భంగా హరిహరులు వెలసిన ఏకైక పర్వతంలో నీలగిరి కొండలన్నారు. హరిహరులకు ఎంతో ప్రీతికరమైన మాసం కార్తీకమాసమన్నారు. ఏకకాలంలో హరిహరుల దర్శనభాగ్యం కలుగు శ్రీలక్ష్మీ నర్సింహస్వామి ఆల యంలో అఖండ పౌర్ణమి దీపోత్సవ ప్రజ్వలన కార్యక్రమం జరుగుతుందన్నారు. కావున భక్తులందరూ విచ్చేసి హరిహరుల దర్శం గావించుకొని దీపజ్యోతి కాంతులను తిలకించి తీర్థప్రసాదాలను స్వీకరించాలని ఆయన కోరారు. అఖండపౌర్ణమి ఉభయదాతలుగా నంబూరి మనోజ్ - లత దంపతులు ,అన్నపురెడ్డి మురళీధ ర్‌రెడ్డి-లావణ్య దంపతులు , జనార్ధన్‌రెడ్డి - వరలక్ష్మి దంపతులు వ్యవహరిస్తారు. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారి దీపోత్సవంలో పాల్గొనాలని కోరారు.

## గడపగడపకు మన ప్రభుత్వం

**వింజమూరు,నవంబర్4,ప్రభాతవార్త:** వింజమూరు మండలం నందిగుంట పంచాయతీ పరిధిలో శనివారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ స్వరూపరాణి తెలిపారు. ఉదయగిరి శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, ప్రచార కార్యదర్శి శాంతకుమారిలు కార్యక్రమానికి హాజ రవుతారన్నారు .కావున అన్ని శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికలతో తప్పనిసరిగా హాజరు కావాలని ఆమె కోరారు. కార్యక్రమంలో వాలంటీర్లు ప్రభుత్వం సరఫరా చేసిన జాబితాలను సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి జడ్పీటిసి సభ్యులు , మండలాధ్యక్షులు, సొసైటీ చైర్మెన్, ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్‌లు , ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## భవిత సేవను సద్వినియోగం చేసుకోవాలి

వింజమూరు,నవంబర్4,ప్రభాతవార్త: వింజమూరు మండలంలో ప్రత్యేక అవసరాలు 0-18సంవత్సరాల వయసు కలిగిన పిల్లలు భవిత సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎంఇఒ మాలకొండలరావ్ తెలిపారు. దివ్యాంగ పిల్లలు , ప్రత్యేక అవసరాలపిల్లలు భవితకేంద్రంలో తమకు కావాల్సిన పరికరాల , సామాగ్రి కొరకు దరఖాస్తు చేసుకోవాలని ఎంఇఒ తెలిపారు .

## హరిహరపుత్ర ఆలయంలో అన్నదాన కార్యక్రమం

**వింజమూరు,నవంబర్4,ప్రభాతవార్త:** వింజమూరులోని ప్రసన్నారెడ్డి నగర్‌లోని హరిహరపుత్ర అయ్యప్పస్వామి ఆలయంలో కార్తీకమాసాన్ని పురస్కరించుకొని 8వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు . ఉభయకర్తలుగా డాక్టర్ కొమ్మి కోటేశ్వరరావ్-రజని , తనయుడు భవిత్ చౌదరి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా కార్తీక ఏకాదశిని పురస్కరించుకొని పార్థివ శివలింగానికి ఆవుపాలతో పాలాభిషేకం, బిల్వపత్రాభిషేకం, పుష్పాభిషేకం, చందనాభిషేకం, కుంకుమాభిషేకం, పంచామృతాభిషేకంతో స్వామివారికి భక్తిశ్రద్ధలతో పూజలు గావించారు . వినాయకుని అష్టోత్రం, సుబ్రహ్మణ్య స్వామి అష్టోత్రం నిర్వహించారు. అనంతరం అన్నసంతర్పణ కార్యక్రమాన్ని అయ్యప్పమాల ధారులకు, గోవింధ మాలధారులకు, భవానీ దీక్షాపరులకు, శివస్వాములకు , ఆంజనేయదీక్షాపరులకు సంతృప్తికర బిక్షను అందించి అందరి మన్ననలు పొందారు. ఈకార్యక్రమంలో పూజారి నవీన్‌కుమార్, గురుస్వాములు చేబ్రోలు వసంతరావ్, ఎసిడిసి ప్రసాద్‌రావ్, దేవరస్వామి, మస్తాన్‌రెడ్డి, డి.వి.స్వామి, పూర్ణాస్వామి, మనం హరీష్, వెలుగోటి కృష్ణ, శ్రీకర్ల రమేష్, కార్యనిర్వాహకులు పోలుబోయిన మాల్యాద్రి, పైడాల రామిరెడ్డి, సూరం అయపురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భూహక్కు-భూ సర్వే కార్యక్రమం పక్కాగా నిర్వహించాలి



**కోవూరు, నవంబరు4 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని ఎంపిక చేసిన మిగతా గ్రామాల్లో చేపట్టనున్న జగనన్న భూహక్కు-భూ సర్వే కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలకు లోబడి సాగాలని తహసీల్దార్ ఎం. పద్మజ తెలిపారు. కోవూరులోని తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం మండలంలోని అన్ని గ్రామ సచివాలయాల్లో పనిచేస్తున్న సర్వేయర్లు, గ్రామ రెవెన్యూ అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం చేపట్టనున్న ఈ సర్వే వలన భూముల వివరాలు ఖచ్చితంగా నమోదయ్యేందుకు అవకాశం ఉంటుందన్నారు. రైతులు కూడా ఈ సర్వేకు పూర్తిస్థాయిలో సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇఫ్యూటీ తహసీల్దార్ ఇలియాజ్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు రాకేష్, రమణయ్య, సర్వేయర్ శ్రీనివాసులురెడ్డి, తదితరులు ఉన్నారు.

## అయ్యప్పలకు అన్నదానం

**కోవూరు, నవంబరు4 ప్రభాతవార్త :** కోవూరులోని ప్రధాన రహదారిలో వెలసి ఉన్న శ్రీ గ్రామ దేవత నాగవరమ్మ దేవస్థానంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని 40 రోజులపాటు అయ్యప్ప దీక్ష చేబూనిన స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని శుక్రవారం పూజా కార్యక్రమాలతో ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మల్లికార్జున్‌రెడ్డి మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని ఈ కార్తీక మాసంలో దాతల సహకారంతో నిరాటంకంగా కొనసాగిస్తున్నామన్నారు. తొలిరోజు ఈ అన్నదాన కార్యక్రమానికి వరిగొండ మల్లికార్జున్‌రెడ్డి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు విశ్వనాథం సుబ్బరామయ్య, శేఖర్ స్వామి, తదితరులు ఉన్నారు.

## సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి



**కోవూరు, నవంబరు4 ప్రభాతవార్త :** ఇంజనీరింగ్ విద్యార్థులు మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని ఇనోవేటివ్ ఐడియాలజీ ఇన్ ప్రాజెక్ట్ డెవలప్‌మెంట్ వెబినార్‌లో డాక్టర్ శివానంద తెలియజేశారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో ఇనోవేషన్ అండ్ ఇంటర్ ప్రెన్యూర్ షిప్ డెవలప్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీటెక్ ఇంజనీరింగ్ చివరి సంవత్సరం చదువుతున్న విద్యా ర్థులు ఈ సదస్సులో వస్తున్న నూతన సాంకేతిక అంశాలను పూర్తిగా అవగాహన చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా ఐఐసీసీ విభాగాధిపతి డాక్టర్ పి.చక్రపాణి వ్యవహరించారు. విభాగాధిపతులు, అధ్యాపకులు ఉన్నారు.

## ఘనంగా అన్నదానం



**కోవూరు, నవంబరు4 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ దేవస్థానంలో చిలుక ఏకాదశి పర్వదినం సందర్భంగా పూజలో పాల్గొన్న భక్తులకు భారీస్థాయిలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తగా కోవూరులోని కాపువీధికి చెందిన పచ్చిపాల శ్రీనివాసులురెడ్డి దంపతులు వ్యవహరించారు.

## రూరల్ మండల సర్వతోముఖాభివృద్ధికి కృషి



**నెల్లూరురూరల్, నవంబరు4 ప్రభాతవార్త** నెల్లూరురూరల్ మండల సర్వతోముఖాభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నానని మండల పరిషత్ అధ్యక్షులు బూడిద విజయకుమార్ తెలిపారు. శుక్రవారం నెల్లూరురూరల్ మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మండలంలోని గ్రామాల అభివృద్ధికి ప్రణాళికను రూపొందించామన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వ యంతో గ్రామాల్లో అభివృద్ధి, సంక్షేమం పూర్తిస్థాయిలో నిర్వహించాలన్నారు. ప్రస్తుత వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఎలాంటి విపత్తునైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. రైతుల సమస్యల పట్ల నిర్లక్ష్యం తగదన్నారు. అటువంటి అధికారులు, సిబ్బందిపై చట్టపరమైన చర్యలకు సిఫార్సు చేస్తామని హెచ్చరించారు. సమావేశానికి గైర్హాజరయిన రెవిన్యూ, ఆర్అండ్‌బి, పశుసంవర్ధక తదితర అధికారులకు మెమో లివ్వాలని సూచించారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణకు ప్రాధాన్యత నివ్వడం ద్వారా ప్రజారోగ్యాన్ని పరిరక్షించాలని కోరారు. సీజనల్ వ్యాధులపై ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. ఎంపిడిఓ శైలేంద్రకుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వ విధానాలను వివరించారు. పేదల అభ్యున్నతికి రాష్ట్రప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. అందుకోసం వివిధ సంక్షేమ కార్యక్రమాలను చేపట్టిందన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎఎంసి చైర్మెన్ కూకటి హరిబాబుయాదవ్‌ను ఈసందర్భంగా సత్కరించారు. ఇటీవల మృతిచెందిన జడ్పీటిసి కోలా వెంకటేశ్వర్లుకు సభ సంతాపం తెలిపింది. మండల ఉపాధ్యక్షులు పల్లంరెడ్డి రవీంద్రరెడ్డి, దేవసేనమ్మ, జడ్పీకోఆప్షన్‌సభ్యులు అల్లాభక్షు తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## భవిత కేంద్రాలలో దివ్యాంగులకు సంపూర్ణ సౌకర్యాలు

**పొదలకూరు నవంబర్ 4 ప్రభాతవార్త** సమగ్రహ సర్వశిక్ష అబియాన్ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న భవితా కేంద్రాలలో దివ్యాంగులకు ప్రత్యేకావసరాలకై అనేక సౌకర్యాలను ఏర్పాటు చేయడం అయిందని ప్రతి మండలంలో ఈ కేంద్రాలు పనిచేస్తున్నాయని దివ్యాంగులు వారి తల్లిదండ్రులు ఈ విషయంపై అవగాహన చేసుకొని ఆయా కేంద్రాలను వినియోగించుకోవాలని సర్వశిక్షా అభియాన్ అధికారులు తెలుపుతున్నారు.0 నుండి 18 సంవత్సరాల వయస్సు కలిగిన పిల్లలను గుర్తించి పాఠశాలలో చేర్పించి వారికి ప్రభుత్వం నుండి వచ్చే అన్ని సౌకర్యాలు వసతులు లబ్ది పొందే విధంగా ఈ కేంద్రం దోహదపడుతుందని అన్నారు.దివ్యాంగ పిల్లలకు సదరన్ సర్టిపికేట్లు ఏలా పొందాలో కూడా ,సర్టిపికేట్లు ఏలా ఉపయోగించుకోవాలని పెన్షన్ ఏవిధంగా పొందాలనే విషయాలపై పూర్తి అవగాహన కల్పిస్తామని చెప్పారు. అలాగే ఈకేంద్రాలలో ఫిజియోథెరపి ద్వారా దివ్యాంగులకు మాట్లాడే విధానం చెవిటి వారికి వినికిడి యంత్రాలు నడవలేని వారికి ట్రై సైకిళ్ళు వంటికి అందిస్తామని వీటితోపాటు కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల ద్వారా దివ్యాంగులకు అందుతున్న అనేక సంక్షేమపధకాలు భవిత కేంద్రాలలో పొందవచ్చునని ఇందులో ముఖ్యంగా గ్రహణమున్రె,గ్రహణ శీలతో బాధపడే పిల్లలకు ఉచిత ఆపరేషన్లు చేపడతారని తెలిపారు.మానసిక దివ్యాంగులకు కూడా చదువుతోపాటు ఫిజియోథెరపీ కూడా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తల్లిదండ్రులు సహాయంతో బడికి వచ్చే పిల్లలకు ఎస్కార్ట్ అలవెన్స్ ,అందత్వంతో బాధపడే పిల్లలకు రేడర్ అలవెన్స్ ఆడపిల్లలకు స్టైఫండ్ వంటి అనేక ప్రోత్సహక లబ్ది చేకూరుతుందని తెలిపారు.

## అవినీతి రహిత భారతావనిని నిర్మించాలి



**కావలి రూరల్, నవంబరు 4 ప్రభాతవార్త** సమాజంలో పెరుగుతున్న అవినీతిని నియంత్రించి అవినీతి రహిత భారతావనిని నిర్మించేందుకు అందరూ కృషి చేయాలని కావలి న్యాయస్థానాల స్వచ్ఛ భారత్ కమిటీ సభ్యులు యం.మాలకొండారెడ్డి తెలిపారు. కావలి రూరల్ మండలం గౌరవరం శాఖ ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్‌లో కేంద్ర విజిలెన్స్ కమిషన్ ఆదేశాల మేరకు గౌరవరం శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం విజిలెన్స్ వారోత్సవాలు నిర్వహించారు. బ్రాంచ్ మేనేజర్ టి.పెంచలయ్య ఆధ్వర్యంలో కరపత్రాలు ఆవిష్కరించి ఖాతాదారుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మేనేజర్ పెంచలయ్య మాట్లాడుతూ మన దేశ ఆర్థిక, రాజకీయ, సామాజిక పురోగతికి అవినీతి ఒక ప్రధాన అవరోదమన్నారు. గిరిజన జాగృతి వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాపట్ల వెంకటపతి మాట్లాడుతూ అవినీతి నిరోదక చట్టాలపై అవగాహన పెంచుకొని అవినీతి రహిత సమాజం కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు ఉద్యోగులు పి.దేవి, ఎన్.శ్రావ్య, ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి గౌడ సంఘం కృతజ్ఞతలు



**మనుబోలు, నవంబరు 4 ప్రభాతవార్త** వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వైఎస్ఆర్ గీత కార్మిక భరోసా కల్పించినందుకు మనుబోలు మండల గీత కార్మికుల సంఘం కృతజ్ఞతలు చెప్పింది. స్థానిక కోదండరామపురంలో శుక్రవారం జిల్లా వ్యవసాయ డైరెక్టర్ దాసరి భాస్కర్‌గౌడ్, వైసిపి అధికార ప్రతినిధి దాసరి మహేంద్రవర్మ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దాసరి భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా గీత కార్మిక భరోసా కల్పించినట్లు తెలిపారు. కల్లుగీసే సమయంలో చనిపోయిన వారికి గతంలో ఐదు లక్షలు వున్న ప్రమాద బీమాను పది లక్షలకు పెంచారని, గాయపడ్డ వారికి ఐదు లక్షల రూపాయలు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పార్టీ అధికార ప్రతినిధి దాసరి మహేంద్రవర్మ మాట్లాడుతూ పాదయాత్ర సమయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీ ప్రకారం మాట నిలబెట్టుకున్నాడని ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి గౌడ సంఘం పట్ల ఆయన చూపిన కృషిని మహేంద్రవర్మ కొనియాడారు. అలాగే వైసిపి కుదుముల వెంకట రమణయ్య గౌడ్, కోసూరు కోటేశ్వర గౌడ్‌లు ముఖ్యమంత్రికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.ఈ సమావేశంలో గీత కార్మికులు మస్తానయ్య గౌడ్, శ్రీనివాసుల గౌడ్, కోసూరు ధనుంజయగౌడ్, ప్రభాకర్‌గౌడ్, వెంకట రమణయ్య గౌడ్‌లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీఓటర్ల నమోదు ప్రక్రియ వేగవంతం



**సైదాపురం, నవంబరు 2, ప్రభాతవార్త:** మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటర్ల నమోదు ప్రక్రియను వేగవంతంగా జరుగుతుందని ఎంపీడీవో పురుషోత్తం శివకుమార్ తెలిపారు. మండల కేంద్రమైన సైదాపురంలో ఉపాధ్యాయ సిబ్బందితో తహసీల్దారు పి.కృష్ణ, ఎంపీడీవో పురుషోత్తం శివకుమార్, ఎంఈవో దయాకర్‌రావులు శుక్రవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ త్వరలో జరగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటర్లు నమోదు ప్రక్రియ మండలంలో వేగవంతంగా జరుగుతుందన్నారు. ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు ప్రక్రియ ఈ నెల 7వ వరకు ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు అరవ పార్వతమ్మ, పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు..

## ఎంఎల్‌సి ఎన్నికలపై టిడిపి ప్రత్యేక సమావేశం



**సంగం నవంబర్ 4 ప్రభాతవార్త** సంగంలో ఎంఎల్‌సి ఎన్నికలపై టిడిపి నాయకులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సీనియర్ టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుల్లేట్ రమణ పాల్గోన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఎన్నికలలో వాలింటర్ల ప్రమేయం కూడా ఉండదని వారు సూచించారు.ప్రతి ఒక్కరు అభ్యర్దుల విజయం కోసం శక్తి వంచనలేకుండా కృషి చేయాలని వారు పిలుపు నిచ్చారు.ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు గుళ్లపల్లి శ్రీనివాస్‌యాదవ్,బాణా శ్రీనివాసులురెడ్డి, ఆత్మకూరు నియోజకవర్గం మహిళా నాయకురాలు మంజులమ్మ, ఉక్కాల శ్రీనివాసులు,పలువురు టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గోన్నారు.

## పాఠశాల తనిఖీ చేసిన ఎంఇఒ



**ఉదయగిరి నవంబర్ 4 ప్రభాతవార్త** ఉదయగిరి పట్టణంలోని పోలిఏంజల్స్ ప్రవేటు ఉన్నత పాఠశాలను మండల విద్యాశాఖాధికారి షేక్ మస్తాన్‌వలి ఆకస్మికంగా తనీఖి చేశారు.ఈ సందర్భంగా సిబిఏ 1 వతరగతి నుండి 8వతరగతి వరకు జరుగుతున్న క్లాస్‌రూం బేస్డ్ అసైన్‌మెంట్ పరీక్షలు జరుగు విధానం పరిశీలించారు.అనంతరం పాఠశాల పరిసరాలను పరిశీలించారు.స్కూల్ రికార్డులు తనీకి చేసి పలు సూచనలు చేశారు.

## డ్రైన్ పనులకు శంకుస్థాపన చేసిన చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ



**బుచ్చి నవంబర్ 4 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని చెనూ న్నరురోడ్డులోని నూతన డ్రైన్ నిర్మాణానికి చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ,కౌన్సిలర్లు టెంకాయికొట్టి పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ మాట్లాడుతు చెన్నూరురోడ్డుని అభివృద్ధి చేసేందుకు కోవూరు శాసన సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి 2 కోట్లు నిధులు మంజూరు చేయించారని ఆమె తెలిపారు.అందులో భాగంగా చెన్నూరురోడ్డులో డ్రైన్ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని పనులు ప్రారంభిస్తున్నట్లు ఆమె చెప్పారు.చెన్నూరురోడ్డు అభివృద్ధికి వ్యాపారవర్గాల వారు ఎన్ని ఇబ్బందులు ఉన్నా సహకరిస్తున్నందుకు ఆమె ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి,వైస్ చైర్‌పర్సన్ కోటంరెడ్డి లలితారెడ్డి, కౌన్సిలర్లు షేక్ షకిలాబేగం,చీర్ల ప్రసాద్,రాచూరు సత్యనారాయణ,శ్రీదేవి,పుట్టా లక్ష్మీ కాంతమ్మ,కంతా అనంతమ్మ,యానాదిరెడ్డి, బెల్లం మల్లారెడ్డి, వైసిపి నాయకులు మోర్ల మురళీ,బీమతాటి వెంకటరమణయ్య,బిట్రగుంట సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ రామస్వామిని సత్కరించిన మత్స్యకార నేతలు



**కావలి రూరల్, నవంబరు 4 ప్రభాతవార్త** పేద ప్రజలకు అందుబాటులో వైద్యం చేస్తూ అనేక సేవా కార్యక్రమాలలో తనవంతు సహాయం చేస్తూ అందరి మన్ననలు పొందిన కావలి పట్టణంలోని డాక్టర్ రామస్వామి సూపర్ స్పెషాలిటీ వైద్యశాల చైర్మన్, ప్రముఖ ఆర్థో సర్జన్ డాక్టర్ మంచికంటి రామస్వామిని కావలి మండల తీర ప్రాంత మత్స్యకార నేతలు ఘనంగా సత్కరించారు. చెన్నాయపాళెం పెద్దపట్టుపుపాళెం మాజీ సర్పంచ్ నాగనగారి శ్రీనివాసులు, ఎంపిటిసి యాదగిరి, వైసిపి నాయకులు పామంజి బాబు, ప్రళయకావేరి భాస్కర్, శ్రీను, నాగమణి, జనార్ధన్‌లు శుక్రవారం ఆయనను కలిసి పూలమాలలు, దుశ్శాలువాలతో సత్కరించి పూలబొకె అందజేసి అభినందించారు. అనంతరం మత్స్యకార నేతలు మాట్లాడుతూ కరోనా సయయంలో డాక్టర్ రామస్వామి తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఎంతో మంది ప్రాణాలను కాపాడారన్నారు. ఆయన సేవలను రాష్ట్ర స్థాయిలో గుర్తించి రాష్ట్ర గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ చేతుల మీదుగా బంగారు పతకం అందుకోవడం కావలి, పరిసర ప్రాంత ప్రజలకు సంతోషంగా వుందన్నారు.

## శ్రీశైలం- సిద్దేశ్వరంకు ఆర్టీసి ప్రత్యేక సర్వీసులు




**ఉదయగిరి నవంబర్ 4 ప్రభాతవార్త** ఉదయగిరి నుండి శ్రీశైలం సిద్దేశ్వరం పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక సర్వీసులను నడపనున్నట్లు ఆర్టీ సి డిపో మేనేజర్ ఎం శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 6 ,13,20 వ తేదిలలో సర్వీస్‌నెంబర్ 465 47బస్సు ఆదివారం మద్యహ్నం 3.30 నిమిషాలకు ఉదయగిరి నుండి బయలుదేరుతాయని అన్నారు. అలాగే కార్తిక మాసం పురస్క రించుకొని ఉదయగిరి నుండి సిద్దేశ్వరం వరకు ప్రతి సోమవారం ఉదయం 9 గంటలకు బస్సు ఏర్పాటు చేశామని అన్నారు.ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## పోలంపాడు కాలనీలకు 20లక్షలతో రోడ్లు అభివృద్ధి



**కలిగిరి, నవంబర్ 4, ప్రభాతవార్త;** కలిగిరి మండలంలోని పోలంపాడు యస్సీకాలనీల రోడ్ల అభివృద్ధికి రు. 20లక్షలు మంజూరు చేస్తున్నట్లు ఉదయగిరి శాసన సబ్యులు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి తెలి పారు .గడపగడపకూ మనప్రభుత్వం కార్యక్రమంలో బాగంగా శుక్రవారం కలిగిరి మండలంలోని పోలంపాడు సచి వాలయ పరిదిలో మేకపాటి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా పోలంపాడు సచివాలయాన్ని సందర్శించిన యంఎల్ఏ కార్యాలయంలోని వివిధ అభివృద్ధి పథకాలకు సంభందించిన రికార్డులను పరిశీలించారు.అనంతరం సచివాలయంద్వారా ప్రజలకు అందుతున్న సేవలగురించి సచివాలయ శిబ్బందిని ప్రశ్నల వర్షం కురిపించారు.తరువాత వీరారెడ్డిపాళెం యస్సీకాలనీలో గడపగడ పకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న యంఎల్ఏకు కాలనీ వాసులు పూలతో, మేళతాళాలతో స్వాగతం పలికారు. కాలనీలోని గడపగడపకూ వెళ్లిన యంఎల్ఏ నవరత్నాల కార్డులను ప్రజలకు అందజేస్తూ ఈ కార్డులోని సంక్షేమ ఫలాలు మీకు అందినాయా లేదాఅంటూ ప్రజలనుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎక్కడి సమస్యలకు అదికారులను పిలిచి పరిష్కారాలు చూపారు.అనంతరం జరిగిన కార్యక్రమంలో మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం చేతల ప్రభుత్వం కాదు. పనిచేసి చూపించే ప్రభుత్వమన్నారు. పేదల ప్రభుత్వంగా చెప్పబడే జగన్ ప్రభుత్వంప్రతి గడపకీ ప్రభుత్వ ఫలాలు చేరవేసే క్రమంలో మవాలంటీరు వ్యవస్తను తీసుకువచ్చిందన్నారు.పారదర్శకంగా పాలన సాగించాలని సచివాలయ వ్యవస్తను తీసుకువచ్చిందన్నారు. ఈరెండు వ్యవస్తల ద్వారా దేశంలో ఎక్కడాలేనివిదంగా ఒక్క ఆంద్రప్రదేశ్‌లోనేఅభివృద్ధి జరుగుతుందన్నారు.అయినా ముఖ్యమంత్రి ప్రతి గడపకూ అభివృద్ధి ఫలాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకునేందుకు ప్రతి శాసన సబ్యులను ఏ ముఖ్యమంత్రీ చేయని విదంగా గ్రామాలకు పంపడమేగాక పేదల కోసం ప్రభుత్వం కర్చుచేసే ప్రతి రూపాయీ ప్రజలకు చెప్పమంటున్నారని ఇంతకన్నా పారదర్శకథ ఎక్కడైనా ఉంటుందా చెప్పమంటూప్రజలకు వివరించారు. అదేవిధంగా ప్రజలకు ఏమి కావాలో తెలుసుకోవడమే కాకుండా వారి సమస్యలు తీర్చేందుకే శాసనసబ్యులు మీగడపకు రావడం జరిగిందన్నారు.ఇలాంటి ముఖ్యమంత్రి గతంలో ఉన్నారా అంటూ ప్రశ్నించారు.20 24ఎన్నికల్లో జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రజలు శిద్దంగా ఉండాలన్నారు.వీరారెడ్డిపాళెం,పోలంపాడు కాలనీల్లోని మౌలిక వసతులకోసం 20లక్షలరూపాయలు కేటాయిస్తున్నట్లు యంఎల్ఏ తెలిపారు.పోలంపాడు యస్కీఆలనీల పిల్లలకోసం అంగన్వాడీ భవనం ఏర్పాటు చేస్తామన్నారు.రోడ్లు వేయిస్తామన్నా రు.ఈకార్యక్రమంలో కలిగిరి జడ్పీటీసి పాలూరి మాల్యాద్రిరెడ్డి ,మండల కన్వీనర్ కాటం రవీంద్రారెడ్డి,నోటి జనార్దన్‌రెడ్డి, మండల తాసిల్దారు క్రిష్ణప్రసాద్, సిఐ జి. సాంబశివరావు, యస్ఐ సూర్యప్రకాష్‌రెడ్డి, హసింగ్‌ఎఇ వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడే ఆత్మకూరు మెగా జాబ్ మేళా

**మర్రిపాడు,నవంబర్4,ప్రభాతవార్త:** దివంగత మంత్రి మేకపాటి గౌతంరెడ్డి స్మారకార్థం ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆధ ర్యంలో మెగా జాబ్‌మేళా శనివారం జరుగుతుందని మేకపాటి కార్యాలయ ప్రతినిధులు శుక్రవారం తెలిపారు. ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఉదయం 10గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు . జాబ్‌మేళాలో 24కంపెనీలు పాల్గొంటాయని సుమారు 1500లకుపైగా ఉద్యోగాలున్నాయన్నారు. 10వ తరగతి, ఇంటర్, ఐటిఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, బి-ఫార్మసి, ఎం-ఫార్మసి, బి.టెక్ పూర్తిచేసిన నిరుద్యోగులు జాబ్‌మేళాలో పాల్గొని తమకు అర్హత ఉన్న ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. జాబ్‌మేళాను ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి లాంచనంగా ప్రారంభిస్తారన్నారు.

## ప్రజల్లో ప్రభుత్వం తీరు పట్ల స్పందన అమోఘం



**కోవూరు, నవంబరు4 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పట్ల ప్రజల్లో స్పందన ఊహించలేని విధంగా ఉందని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి కొనియాడారు. కోవూరు మండలం పాటూరు పంచాయతీ పరిధిలోని విఘ్నేశ్వరపురం , చక్కిరాలదిబ్బ, చెంచమ్మతోపు కాలనీలో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వం విడుదల చేసిన పథకాలు ప్రజలకు ఏ మేరకు అందాయి, ఇంకా ఎవరైనా అర్హత కలిగి పథకాలు అందకపోతే అటువంటి వారికి అందించేందుకు ఇది ఎంతగానో ఉపయోగపడిందన్నారు. ప్రజలు కూడా ఏమైనా సమస్యలు ఉంటే ఈ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, ఎంపీపీ టి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, తహసీల్దార్ ఎం. పద్మజ, ఎంపీడీవో శ్రీహరి, ఏపీఎం వెంకటస్వామి, వివిధ శాఖల ఏఈలు జగదీష్, పరమేశ్వరలింగం, వైసీపీ నేతలు విజయసేనారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, ఎస్సీ , ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యులు సుబ్బరాయుడు, చిరంజీవి, అంజన్‌రావు, సాయి యశ్వంత్‌రెడ్డి, శ్రీధర్, శ్రీధర్‌రెడ్డి, ఎంఈవో రహీమ్, గ్రామ సర్పంచ్ శ్రీదేవి, ఆర్ఐ రాకేష్, మాజీ సీడీసీ చైర్మన్ సుబ్బారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పి. సుధాకర్, భాస్కర్, మల్లికార్జున, కె. ప్రసాద్, అనూప్‌రెడ్డి, గంగవరం సర్పంచ్ లక్ష్మీకుమారి, తదితరులు ఉన్నారు.

## వైభవంగా చిలుక ఏకాదశి పూజలు



**కోవూరు, నవంబరు4 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో కార్తీక మాసంలో వచ్చే చిలుక ఏకాదశి పర్వదినం సందర్భంగా శుక్రవారం ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా చేపట్టారు. అనంతరం లక్ష నాగవల్లి పత్రాలతో మహిళా భక్తుల సహకారంతో పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి పూలంగి సేవ, పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండువగా చేపట్టారు. ఈ సందర్భంగా హనుమత్ గాయత్రి హోమాన్ని రుత్వికుల పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు శ్రీకాంతాచార్యులు, గిరినాధాచార్యులు, రాఘవాచార్యులు, సుబ్బయ్య స్వామి, జయప్రకాష్‌స్వామి, నందకుమార్ స్వామి, భక్తులు ఉన్నారు.

## సచివాలయ ఉద్యోగులు పట్టభద్రుల ఎన్నికల ఓటు నమోదు చేసుకోండి



**నెల్లూరు కార్పొరేషన్, నవంబరు 4, ప్రభాతవార్త:** ఉత్తరాంధ్ర జిల్లాలు, రాయలసీమ జిల్లాల్లోని శాసన మండలి పట్ట భద్రుల ఎన్నికలకు సంబంధించి సచి వాలయ ఉద్యోగులు పట్టభద్రుల ఎన్నికలకు ఓటు నమోదు చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ గ్రామ, వార్డు సచివాలయ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పిల్లి హరీష్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాలో ఉన్న గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు అందరూ పట్టభద్రుల ఓటును తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు సమస్యల పట్ల అవగాహన ఉన్న పట్టభద్రులను ఎన్నుకోవడానికి సిద్ధంగా ఉండాలని కోరారు. భారత రాజ్యాంగం మనకు ఇచ్చిన ఏకైక ఆయుధం ఓటు హక్కు అని, దానిని గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు అందరూ విధిగా తమ తమ ఓటును నమోదు చేసుకుని ఉపయోగించు కోవా లని పేర్కొన్నారు. అలాగే తమ తమ సచివాలయ పరిధిలో ఉన్న పట్ట భద్రులైన వారికి కూడా ఓటు నమో దుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

## పాలీక్యాబ్ గ్రీన్‌వైర్ తో అదనపు సంరక్షణ

**నెల్లూరు,నవంబరు4 ప్రభాతవార్త విద్య** తమ పాలీక్యాబ్ గ్రీన్‌వైర్ వినియోగంతో వినియోగదారులకు మరింత సంరక్షణ అందనుందని పాలీక్యాబ్ ఇండియా లిమిటెడ్ ప్రతినిధులు పేర్కొన్నారు. శుక్రవారం కంపెనీ ప్రతినిధులు నీలేష్ మలానీ విలేకరులతో మాట్లాడారు.తమ సంస్థ ప్రస్తుతం దేశంలోని కేబుల్స్, వైర్స్,ల్యాండ్‌స్కేప్‌లను సమూలంగా మార్చేందుకు సిద్ధమైందన్నారు. అంతేకాక టెలివిజన్, కమర్షియల్ ను విడుదల చేయటం జరిగిందన్నారు. దీనితో అందరికి మరింత భద్రత ఉంటుందని, అందరి సంక్షేమం కోసం తమ సంస్థ నిత్యం పనిచేస్తుందన్నారు. ఎక్స్‌ట్రా సేఫ్‌వైర్ వినియోగంపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఎక్కువ యాడ్స్‌ను సైతం ప్రచారం చేస్తున్నారన్ని పేర్కొన్నారు. తమ పాలీక్యాబ్ వైర్లు 5ఇన్1 టెక్నాలజీతో రూపొందించటం జరిగిందన్నారు. ఇవి వద్యుత్‌ను పొదుపుగా వినియోగించేలా చేస్తుందని పేర్కొన్నారు. గ్రీన్ వైర్స్ ప్రచారంలో భాగంగా పాలీక్యాబ్ స్టార్ స్పోర్ట్స్‌లో ఆస్ట్రేలియా, ఇండియా మ్యాచ్‌లను లైవ్‌టెలికాస్ట్‌చేయటంలో బాగస్వామిగా ఉందన్నారు. తమను అందరు వినియోగదారులు ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్ కళాశాలల టెన్నీస్ పోటీల విజేతలు



**కావలి, నవంబరు 4 ప్రభాతవార్త** కావలి జవహర్ భారతి కళాశాల ఆవరణలోని డిఆర్ క్రీడా ప్రాంగణంలో జవహర్ భారతి డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన డిగ్రీ అంతర్ కళాశాలల బాలికల టెన్నీస్ పోటీల విజేతల్ని ప్రకటించారు. సింగిల్స్ విభాగంలో కావలి విఎస్‌యు పిజి కళాశాల ఎంసిఎ ఫస్ట్ ఇయర్ విద్యార్థిని వి.రేణుక యూనివర్శిటీ విన్నర్‌గా నిలిచారు. కావలి ఎంఎస్ఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థిని ప్రవల్లిక రన్నర్‌గా నిలిచారు. కావలి విఎస్‌యు పిజి కళాశాల రేణుక, మౌనిక జట్టు విన్నర్స్‌గా, కావలి జవహర్ భారతి డిగ్రీ కళాశాలకు చెందిన సునీత, మేఘన జట్టు విన్నర్స్‌గా నిలిచింది. ఈ పోటీలలో యూనివర్శిటీ టెన్నీస్ జట్టు ఎంపిక చేశారు. ఈ జట్టులో రేణుక. ప్రవల్లిక, నౌషీన్, సునీత, శిల్పలు వున్నారు.జెబి కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ ప్రసాద్‌రెడ్డి పర్యవేక్షణలో జరిగిన టెన్నీస్ పోటీలను ప్రిన్సిపాల్ సుబ్రమణ్యానాయుడు, సెల్ఫ్‌ఫైనాన్స్ కోర్సు డైరెక్టర్ డాక్టర్ ఆర్.మాల్యాద్రిలు ప్రారంభించారు.యూనివర్శిటీ పిడి ప్రవీణ్, స్పోర్ట్స్ బోర్డు సిబ్బంది అజయ్, పిజి కళాశాల ప్రిన్సిపాల్ మణికంఠ, పిడి బ్రహ్మానందరెడ్డిలు పాల్గొన్నారు.

## వైసిపి నాయకులు రాఘవరెడ్డికి పితృవియోగం



**అనంతసాగరం,నవంబర్4,ప్రభాతవార్త:** అనంతసాగరం మండలం లింగంగుంట గ్రామానికి చెందిన వైసిపి నాయకులు కేతా రాఘవరెడ్డి తండ్రి కేతా రామచంద్రారెడ్డి మృతదేహానికి ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి, మాజీ పార్లమెంట్ సభ్యులు మేకపాటి రాజమోహన్‌రెడ్డి, మాజీ శాసనసభ్యులు కొమ్మి లక్ష్మయ్యనాయుడు, అనంతసాగరం మండల వైసిపి కన్వీనర్, జడ్పీటిసి సభ్యులు రాపూరు వెంకటసుబ్బారెడ్డి, మండలాధ్యక్షురాలు పెయ్యల సంపూర్ణమ్మ, ఆత్మకూరు మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి , వైకాసా జిల్లా అధికార ప్రతినిధి ఓబుల్‌రెడ్డిలు పూలమాలలు వేసి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం కేతా రాఘవరెడ్డిని పరామర్శించారు.

## లోక్ అదాలత్ లక్ష్యాలను పూర్తి చేయాలి

**ఉదయగిరి నవంబర్ 4 ప్రభాతవార్త** ఉదయగిరి సర్కిల్ కార్యాలయాన్ని శుక్రవారం కావలి ఇన్‌చార్జి డిఎస్‌పి కండే శ్రీనివాసులు సందర్శించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతుఈ నెల 12 వ తేది న జరగనున్న లోక్ అదాలత్ లక్ష్యాలను పూర్తి చేయాలనితెలిపారు.ఆయన సర్కిల్ పరిధిలోని సిబ్బందితో నేరాలపై సమీక్షించారు.సర్కిల్ పరిధిలో పెండింగ్‌లోఉన్న లోక్ అదాలత్ కేసుల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ప్రతి పోలీస్‌స్టేషన్ పరిధిలో రౌడి షీటర్లకు తరచు కౌన్సిలింగ్ ఇవ్వాలని సూచించారు.అనంతరం సర్కిల్ కార్యాలయంలో రికార్డులు పరిశీలించిసిబ్బందికి తగు సూచనలు చేశారు.ఈకార్యక్రమంలో సిఐ వి గిరిబాబు, ఎస్ఐ అంకమ్మ, బాలమహేంద్ర ,నాయక్ కిషోర్,బాజి రామిరెడ్డి,పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# మానసిక వికలాంగుల కోసమే భవితా కేంద్రాలు



**బుచ్చి నవంబర్ 4 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని భవితాకేంద్రంలో మానసిక దివ్యాంగు లకు,వినికిడి లోపం ఉన్న పిల్లలకు,దృష్టిలోపం ఉన్న పిల్లలకు కలిపి మొత్తం 23 మంది భవితాకేంద్రాన్ని వినియోగించుకుంటున్నారని భవితాకేంద్రం ఉపాధ్యాయులు శ్రీనివాసులురెడ్డి,శేషమ్మ తెలిపా రు.భవి తాకేంద్రలో స్పెషల్ ఎడు కేషన్, ఫిజియోదెరపీ, తదితర అంశాలను విద్యార్థులకు అందిస్తున్నట్లు వారు తెలి పారు. కంటిచూపు లేని పిల్లలకు రీడర్ అలవెన్స్‌కింద నెలకు 300 వందలు ఇస్తున్నట్లు తెలిపారు.హోమ్ బేస్డ్ ఎడు కేస్ అందుకుంటున్న పిల్లలకు ఐఆర్‌టి ద్వారా సేవలందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి సోమవారం డాక్టర్ ద్వారా భవితాకేంద్రం నందు సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు.సోమవారం నుండి శుక్రవారం వరకు,శనివారం నుండి హోమ్ బేసడ్ ఎడ్యుకేషన్ 10 మందికి అందిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థుల ఇంటి వరకు ఐఆర్‌టిఎస్ వెళుతున్నట్లు వారు చెప్పారు.

## విద్యార్థుల సామర్థ్యాల కొలమానం సిబిఎ



**చేజర్ల,నవంబర్4,ప్రభాతవార్త:** విద్యార్థుల సామర్థ్యాలను అంచనా వేయడం కోసమే క్లాస్‌రూమ్ బేస్డ్ అసిస్‌మెంట్ పరిక్షను ప్రభుత్వం నిర్వ హిస్తుందని చేజర్ల మండల విద్యాశాఖాధికారి పంచాగ్నుల కళాధర్ పేర్కొన్నారు. గతానికి భిన్నంగా ప్రశ్నాపత్రంపై పరిక్ష వ్రాయడంతోపాటు ఓఎంఆర్ షీట్లలో జవాబులను బబుల్‌చేయడం ఏర్పాటు చేశారన్నారు. ఓఎంఆర్‌షీట్లను నలగకుండా జాగ్రత్తగా ఎమ్మార్సీలకు పంపాలని అక్కడి నుండి జిల్లా కేంద్రానికి పంపుతామని కంప్యూటర్ ద్వారా ఓఎంఆర్ షీట్లను దిద్దుతారన్నారు. ప్రశ్నాపత్రాలను కూడా ఉపాధ్యాయులు స్వాధీనం చేసుకొని వాటినే మూల్యాంకనం చేసి మార్కులను టిసిఇ రిజిస్టర్‌లో నమోదు చేయడంతోపాటు ఆన్‌లైన్‌లోను మార్కులు నమోదు చేయాలన్నారు .4వతరగతిలో గురుకులాల ప్రవేశపరిక్ష సమయంలోను , నవోదయ ప్రవేశపరిక్షకు, నేషనల్ మీన్ మెరిట్ స్కాలర్‌షిప్ పరిక్షకు ఓఎంఆర్ లద్వారానే పరిక్ష నిర్వహిస్తారన్నారు. విద్యార్థులు ఇప్పటి నుండే ఓఎంఆర్ షీట్లకు అలవాటు పడేందుకు ఈ విధానాన్ని ప్రవేశపెట్టారన్నారు. మండలంలోని నలుగురు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వారి పరిధిలో జరుగుతున్న పరిక్షలను తనిఖీచేశారు . ఆదూరుపల్లి కాంప్లెక్స్ ఉపాధ్యాయులు వావిలేరు ప్రాథమికోన్నత పాఠశాలలోను, తూరుప్పల్లి ప్రధానోపాధ్యాయులు దర్బా కృష్ణమూర్తి పెరుమాళ్ళపాడు ప్రాథమికోన్నత పాఠశాలలోను, తూర్పుకంభంపాడు ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి.వి.రమేష్‌బాబు బిల్లుపాడు ప్రాథమిక పాఠశాలలోను , చేజర్ల ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయుడు స్థానిక ఉన్నతపాఠశాలలో పరిక్షల విధానాన్ని పరిశీలించారు. వీరి వెంట సంబంధిత సిఆర్‌పిలు పి.మల్లిఖార్జునరావ్, మాసునూరి మాల్యాద్రి, షేక్ ఖాదర్‌బాషా, నంద్యాల శ్రీనివాసులు తదితరులున్నారు.

వార్త
రిపోర్టర్స్ కావలెను
తెలుగు దిన పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న వార్త దిన పత్రిక నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.
కావలసిన సెంటర్లు
నెల్లూరు నగరంలో.. అర్బన్, సంతపేట, దర్గామిట్ట, బారకాసు, సీతారామపురం, కొండాపురం మండలాలకు విలేకరులు కావలెను.
మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.
వార్త కార్యాలయం, ఎ.కె.నగర్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, నెల్లూరు.
ఫోన్: 7675867756, 9347112031